## క్లుప్తంగా

### నేడు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

బొంరాస్‌పేట: భూసమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు వివక్షత చూపుతున్నారని, దీనిని నిరసిస్తూ శనివారం కొడంగల్ తహశీల్దారు కార్యాలయం ఎదుట కేఎన్‌పీఎస్ ధర్నా నిర్వహించనున్నట్లు మండలాధ్యక్షుడు అంజిలయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తూరులో మహనీయుల విగ్రహాల వద్ద కుల నిర్మూలన పోరాట సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజిలయ్య మాట్లాడారు. కొడంగల్ మండల పరిధిలోని రుద్రారానికి చెందిన పోసగళ్ల నర్సప్ప ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. దీనిని నిరసిస్తూ ఆందోళన చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు బలరాం, రాములు, యాదప్ప, ఎల్లయ్య, ఆనందం పాల్గొన్నారు.

### అమ్మవారి ముక్కుపుడక వేలం

కుల్కచర్ల: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుల్కచర్ల, చౌడపూర్ మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగడి బజార్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద దుర్గామాత వస్త్రాభరణం, బంగారు ముక్కుపుడక వేలం వేశారు. ఈ సందర్భంగా కుల్కచర్ల గ్రామానికి చెందిన శావుకు జనార్దన్ రూ1,11,111లకు దక్కించుకున్నారు.

### పూజారికి స్కూటీ బహుమతి



పూజారి ఉల్లాస్ జోషికి స్కూటీ అందిస్తున్న మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు

బషీరాబాద్: ఎక్మాయి గ్రామానికి చెందిన మున్నూరుకాపు సంఘం ఉదారత చాటుకుంది. గ్రామంలో దశాబ్దాల పాటు గ్రామ దేవతలకు ఉచితంగా పూజలు, శుభకార్యాలు నిర్వహిస్తున్నందుకు మైల్వార్‌కు చెందిన పూజారి ఉల్లాస్‌రావు జోషికి మున్నూరు కాపుసంఘం ప్రతినిధులు సన్మానం చేసి జూపిటర్ స్కూటీని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామానికి పూజారిగా జీతం లేకుండా ఎంతో కాలంగా పనిచేస్తున్నందుకు బైక్ కానుకగా ఇచ్చామన్నారు. ప్రభుత్వం ధూపదీపనైవేద్యం కింద జీతం ఇవ్వాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

### ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలు



మాట్లాడుతున్న కృష్ణ స్వామి

దుద్యాల్: ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాలను దుద్యాల్, లగచర్ల గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం అంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో హకీంపేట్ గోశాల నిర్వాహకుడు, ప్రముఖ వక్త కృష్ణ స్వామి మాట్లాడుతూ..డాక్టర్ కేశవరావు బలీరామ్ హెడ్గావార్ 1925లో విజయదశమిని పురస్కరించుకుని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ స్థాపించారన్నారు. నాటి నుంచి నేటి వరకు ఆర్‌ఎస్‌ఎస్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య, మణికంఠ, మోహన్, శివకుమార్, భాను, ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

బంట్వారం: కోట్‌పల్లి మండలంలోని కరీంపూర్ గ్రామానికి చెందిన ఉస్మాన్ అలీ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్నా బీఆర్‌ఎస్ కోట్‌పల్లి మండల అధ్యక్షుడు సుందరి అనిల్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.11,000 సాయం అందజేశారు.

### మాజీ మంత్రికి పరామర్శ

షాద్‌నగర్: మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ అంత్యక్రియలు శుక్రవారం జడ్చర్ల పరిధి తిమ్మాజీపేట మండలం ఆవంచ గ్రామంలో జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.. మాజీ మంత్రిని పరామర్శించారు.



కొడంగల్: శమీ చెట్టుకు పూజ చేస్తున్న దేశ్‌ముఖ్ కుటుంబ సభ్యులు



దౌల్తాబాద్‌లోని దేవర్‌ఫసల్‌వాద్‌లో శమీపూజ



మోమిన్‌పేట: ఎన్కేపల్లి వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

## వైభవంగా విజయదశమి

విజయ దశమి వేడుకలను వైభవంగా నిర్వహించుకున్నారు. గురువారం వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్‌లోని ఆయా ఆలయాల్లో, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జమ్మి చెట్ల వద్ద ప్రజలు భక్తిశ్రద్ధలతో షమీ పూజలు నిర్వహించారు. ఆలయాల్లో, మండపాల్లో ఏర్పాటు చేసిన జమ్మిచెట్లకు రాజకీయనాయకులు, అధికారులు సందర్శించి పూజలు చేశారు. అనంతరం జమ్మి ఆకులను తీసుకొని ఒకరినొకరు ఇచ్చి పుచ్చుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. సంస్కృతిలో భాగంగా ప్రతిఒక్కరూ పాలపిట్టను దర్శించుకున్నారు.



మోమిన్‌పేట: ఎన్కేపల్లిలో కోలాటం ఆడుతున్న మహిళలు



ధారూరులో రావణ దహనం



ధారూరు: శమీ చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్న ప్రజలు



దోమ: శివారెడ్డిపల్లిలో శమీ వృక్ష పూజలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



తాండూరు: రావణాసుర దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



దుద్యాల్:శుభాకాంక్షలు తెలుపుకుంటున్న దృశ్యం



తాండూరు: పాలపిట్ట దర్శనం కల్పిస్తున్న నేతలు



తాండూరు: శమీచెట్టు ఆకులను తెంపుతున్న మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



తాండూరు రూరల్: గాజీపూర్‌లో శుభాకాంక్షలు తెలుపుకుంటున్న



దుద్యాల్‌లోని హస్నాబాద్‌లో..



తాండూరు రూరల్: అంతారంలో శమీ చెట్టు పూజలో గ్రామస్తులు



బంట్వారంలో శమీ చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

నవాబుపేట: అక్నాపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 1972 సంవత్సరం పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయుడు పండరినాథ్‌ను సన్మానించి ఆయన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నర్సింలు గౌడ్, దేవదాస్, నర్సిములు, రమేశ్, పరమేశ్, ఆశీర్వాదం, బుచ్చయ్య, శ్రీనివాస్ గౌడ్, బందయ్యగౌడ్, లక్ష్మణ్, శివరాం, బందయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు సన్మానం

బంట్వారం: ఉత్తమ విద్యార్థులకు రొంపల్లి గ్రామస్తులు శుక్రవారం శాలువా కప్పి పూలమాల వేసి సన్మానించారు. బంట్వారం మండలంలోని రొంపల్లి గ్రామానికి చెందిన కె రాజేశ్వర్ అదిలాబాద్‌లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. మరో విద్యార్థి కురువ శివరామకృష్ణ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో రాష్ట్ర స్థాయిలోనే అత్యుత్తమ మార్కులు సాధించాడు. ఈ క్రమంలో గ్రామస్తులు ఇద్దరిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సంగమేశ్వర్, వీరప్ప, రాధాకృష్ణగౌడ్, చంద్రశేఖర్, అరుణ్‌కుమార్, వీరేశంబాబు, రాంరెడ్డి, భీంరెడ్డి, శివప్ప, రవిగౌడ్, నర్సింలు, శ్రీనివాస్, శ్రీశైలం, కిష్టయ్య, వీరేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను సత్కరిస్తున్న గ్రామస్తులు

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆంజనేయులు



కొడంగల్ రూరల్: సీఎం రేవంత్ రెడ్డితో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజనేయులు



సీఎం రేవంత్‌రెడ్డితో మఠాధిపతి శ్రీజగద్గురు డాక్టర్ సిద్ధలింగ మహాస్వామి తదితరులు

కుల్కచర్ల: దసరా పురస్కరించుకుని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించినట్లు అంజనేయులు పేర్కొన్నారు.

**కొడంగల్ రూరల్‌లో..**

కొడంగల్ రూరల్: దసరా పురస్కరించుకొని కొడంగల్ విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో శుక్రవారం కొడంగల్ శ్రీజగద్గురు నిరంజన మఠం పీఠాధిపతి డాక్టర్ సిద్ధలింగ మహాస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మఠాధిపతి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసి నడుద్దాం..

- వర్గాపోరుకు చెక్‌పెడదాం
- పెద్దేముల్ కాంగ్రెస్‌లో ఐక్యతారాగం

తాండూరు రూరల్: కొన్ని నెలలుగా పెద్దేముల్ కాంగ్రెస్‌లో రెండు గ్రూపులుగా వీడి ఎవరికివారే కార్యక్రమాలు నిర్వహించేవారు. ఒకానొక సందర్భంలో వర్గాపోరు తారాస్థాయికి కూడా చేరింది. తాజాగా స్థానిక ఎన్నికల ప్రకటన వెలువడడంతో మండలంలో రాజకీయం రసవత్తరంగా మారింది. గ్రూపులను పక్కనపెట్టి కలిసి ఉంటే కాంగ్రెస్‌కు బలమని ఒక్కటయ్యారు. గురువారం పెద్దేముల్ గ్రామంలో దుర్గామాత మండపం వద్ద నిర్వహించిన అన్నదానానికి పాల్గొనేందుకు వారు కలిసి వెళ్లారు. అనంతరం కార్యకర్తలు వారిని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మండల నాయకులు కలిసి పని చేయాలని ఎమ్మెల్యే సూచించేవారు. త్వరలో జరిగే జెడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికల్లో కలిసి కట్టుగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని కార్యకర్తలు కూడా ఆశిస్తున్నారు.



అన్నదాన కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

కుల్కచర్ల: గ్రామాల్లో ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే చర్యలు తప్పవని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండలంలోని మరికల్ గ్రామంలో రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, ఫ్లెక్సీలను పంచాయతీ సిబ్బందితో కలిసి ఆయన తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఈ నేపథ్యంలో రాజకీయ నేతలు ఎవరు కూడా ఫ్లెక్సిలు, బ్యానర్లు, పార్టీల జెండాలను ఏర్పాటు చేయొద్దన్నారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మరికల్‌లో జెండాలను తొలగిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

## ముగిసిన నవరాత్రోత్సవాలు

దేవి నవరాత్రి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్‌లో ఏర్పాటు చేసిన ఆయా మండపాల్లో, దేవాలయాల్లో నిర్వాహకులు తొమ్మిరోజులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. పూజల అనంతరం దుర్గామాతను నిమజ్జనానికి తరలించారు.



ధారూరు: రాజరాజేశ్వరిదేవి అవతారంలో అమ్మవారు



దుద్యాల్: నృత్యం చేస్తున్న చిన్నారులు



యాలాల: అమ్మవారి పూజలో లక్ష్మీనారాయణపూర్ గ్రామస్తులు



కొడంగల్ రూరల్: అమ్మవారి నిమజ్జన ఊరేగింపు



దుద్యాల్: ఈర్లపల్లిలో దుర్గామాతను నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



దౌల్తాబాద్: గోకఫసల్‌వాద్‌లో అమ్మవారిని నిమజ్జనం చేస్తున్న భక్తులు



నవాబుపేట: దుర్గామాత ఊరేగింపు